

# గ్లోబల్ హాస్పటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన శృంగార కథ

# వర్షసుందరి

ముచ్చర్ల రజనీశకుంతల



**బ్రాహ్మీముహూర్తాన, కాసేపు సృష్టియజ్ఞాన్ని ఆపి, సేదతీరే సమయాన... రతీమన్మథులు బ్రహ్మదేవుడి ముందు మోకరిల్లి "విధాతా, సకలచరాచరసృష్టిని సృష్టించిన నీవు, మా కోసం రసరమ్యసృష్టిని సృష్టించలేవా?" ముకుళిత హస్తాలతో ప్రశ్నించారు.**

బ్రహ్మదేవుడు చిరుదరహాసభూషితుడై కనులు మూసుకున్నాడు. రసరమ్యసృష్టి మొదలైంది.

తథాస్తు దేవతలు 'కించిత్' రోమాంచితశృంగారస్పర్శానుభూతికి లోనై, "తథాస్తు!" అన్నారు.

***

పచ్చిక బయళ్లు తలెత్తి మేఘాల వైపు చూసి ఆహ్వానిస్తున్నాయి. ప్రకృతిని చీరగా చుట్టుకున్న ఆ వూరు ఒక్కసారిగా పులకరించి, ఆహ్లాదభరితం చేస్తోంది. ఎక్కడో పిడుగు పడింది. మరెక్కడో తొలి వర్షం చినుకు నేలను ముద్దాడింది.

చిన్న కొలను.

పక్కనే కుటీరం.

ఆ పక్కనే పక్షుల కిలకిలారావాలు.

నేలపై పరుచుకున్న పచ్చగడ్డి అందాలు.

అక్కడక్కడ సైనికుల్లా నిలబడ్డ చెట్లు. సింహాసనాల్లా కూర్చోడానికి వున్న చిన్న చిన్న కొండరాళ్లు.

***

కుటీరంలో నుంచి బయటకు వచ్చాడు శ్రీహర్ష.

ఒక్కసారిగా ఆకాశం వంక చూశాడు. మబ్బులన్నీ మత్తుగా చూస్తున్నాయి. వర్షమంతా హర్షమై నేలపై గెంతడానికి సిద్ధమవుతోంది. ఆ వర్షబిందువుల చెలికత్తెల మాటున వున్న తన వ... ర్ష... సుం... ద... రి... కోసం చూస్తున్నాడతను.

సాయంకాలం వెళ్తూ, రాత్రిని సాదరంగా ఆహ్వానిస్తోంది. రాబోయే వర్షానికి తోడుగా నే నుంటానని నమ్మబలుకుతోంది చలి.

"సృష్టికార్యానికి ఎంత చక్కని రసరమ్య సృష్టిని అందించావయ్యా బ్రహ్మయ్యా!" ఆ దృశ్యాన్ని చూసి రతీమన్మథులు ముచ్చట పడిపోయారు.

***

ఒక్కో వర్షపు చినుకు చెలికత్తెయి, నేల పైకి దుమికి నర్తిస్తుంటే, ఆ జోరున కురిసిన వర్షంలో నుంచి మేలి

ముసుగు తొలగించి దివి నుంచి భువికి దిగివస్తోంది వర్షసుందరి.

***

నాజూకైన శరీరం. వర్షబిందువులు ఆ నునుపైన దేహం పైనుండి జారిపోతూ వున్నాయి. పలుచటి శ్వేతవస్త్రం. ఆమె దేహాన్ని అనాచ్ఛాదితంగా చూపిస్తూ.

అలా... అలా... వర్షం కిందికి దిగుతూ, నేలపై పాదాన్ని మోపింది. శృంగారమోహాల్ని, ఆమోదంగా మార్చేందుకు




ఆయత్తమవుతూ.

శ్రీహర్ష అలానే విభ్రాంతిగా చూస్తుండి పోయాడు.

ప్రకృతి... తను... వర్షసుందరి.

ఒక్కో అడుగు వేస్తూ వర్షసుందరి, శ్రీహర్షను సమీపిస్తోంది.

"ఎ...వ...రు... ను... వ్వు...?"

ఆమె నవ్వింది. ఆ నవ్వులో వర్షపు చినుకుల చిరుసవ్వడి.

"వర్షసుందరిని. నీ వర్షసుందరిని."

"నువ్వు వర్షసుందరివా?"

"అవును. ఎప్పుడూ నీ కలల్లో కనిపించే వర్షసుందరిని. ఎప్పుడూ నీ వూహల్లో కదలాడే వర్షసుందరిని. ఆకాశంలో నుంచి భూమి పైకి ఈ వర్షపు చినుకుల చెలికత్తెలతో కలిసి, నీ కోసం వచ్చిన వర్షసుందరిని."

ఆమె, అతని చేతిని తన చేతిలోకి తీసుకొంది. పిడుగుపాటు తాలూకు విద్యుద్ఘాతమో... తన వర్షసుందరి ప్రేమోద్వేగం తాలూకు ప్రకంపనమో!

ఆమె ముందుకు నడుస్తూంటే, అతనామెను మంత్రముగ్ధుడై అనుసరిస్తున్నాడు. కొలను పక్కనే పచ్చిక బయళ్ళు. ఆమె ఆగి ఆ పచ్చిక బయళ్లను శయ్యగా మార్చుకొని, మేను వాల్చింది.

శ్రీహర్ష చిత్తం మరచిన చిత్తర్వు అయి పోయాడు.

'వేనవేల గులాబీరేకులతో ఆ పెదవులను తయారుచేసి వుంటారు-'ఆమె పెదాలను తన రెండు పెదాల మధ్య బిగిస్తూ అనుకున్నాడు. ఆమె శయనించిన తీరు విరహోత్కంఠితను గుర్తు తెస్తున్నది. పైనుంచి వర్షపు చినుకులు ఆమె పొట్ట మీదుగా పడి, నాభి వైపు పరుగులు తీస్తున్నాయి.

పెదవుల మీద పడిన వర్షపు చినుకులు, గడ్డం మీదుగా శంఖం లాంటి కంఠాన్ని చేరి, కాస్త తలెత్తి ఆమె వక్షస్సౌందర్యాన్ని చూసి మోహాంచితమై పోతున్నాయి.

అతను తన తలను కిందికి జరిపి, ఆమె కుడిభుజంపై దంతక్షతాన్ని సృష్టిస్తూ, ఆ నునుపుదనానికి జారి, ఆమె మెడలో వున్న ముత్యాల హారాన్ని కొరికేశాడు. ముత్యాలన్నీ చెల్లాచెదురయ్యాయి. వక్షాన్ని చేరిన ముత్యాలు కొన్ని మేలి ముత్యాలైతే, నాభిని చేరిన మరి కొన్ని ముత్యాలు సరస రత్నాకరాలయ్యాయి. ఆమె మేని సౌందర్యాన్ని ఒక్కో ముత్యం స్పృశిస్తూ వెళ్తోంది.

ఆమె మేనిపై వున్న ఆచ్ఛాదన తొలగింది. అతనిలో వున్న చివరి బిడియం కాస్తా సడలింది.

ఆమె దేహంపై ఇంద్రధనుస్సు పరావర్తనమై పోతోంది. అతనామెను శయ్యగా భావించాడు.

ఆమె తన శరీరాన్ని విల్లులా వంచింది. అతను అస్త్రాలన్నీ సంధించే విలుకాడే అయ్యాడు.

నఖక్షత మొక అస్త్రమై, ఆమె శరీరంలో కిలికించిత గాయాన్ని సృష్టిస్తే, దంతక్షత మొక శస్త్రమై ఆమె వక్షభాగాన్ని తీపి బాధకు గురి చేసింది. ఆమె శరీరంలోని ఏ భాగాన్నీ అతను విస్మరించలేదు. అన్నింటికీ సమన్యాయం చేస్తూనే వున్నాడు.

చెట్ల ఆకులన్నీ వింజామరలైనాయ్. వర్షపు చినుకుల చిరుసవ్వడి నేపథ్యసంగీతమైంది. వర్షసుందరి శ్రీహర్ష వీపును చుట్టేసింది. శృంగారానుభవం ఉద్వేగవంతమైంది.

సరసానుభూతి పరవశానందభరితమైంది.

అతని చేతులు వేగవంతమయ్యాయి.

అతని చేతులు శృంగారవంతమయ్యాయి.

చిరుచినుకులు కుంభవృష్టి అయి, వేగవంతమై, నిశ్శబ్దమై, నిష్క్రమించినట్టు...

ఒక అనుభూతి తాలూకు నిట్టూర్పు వర్ష సుందరి గొంతులో నుంచి వచ్చింది.

శ్రీహర్ష ఆమెనలా పొదివి పట్టుకున్నాడు.

ఆ దృశ్యాన్ని చూసిన రతీమన్మథులే చిన్నపాటి సరసోద్వేగానికి లోనయ్యారు.

***

"ఏమండీ!"

"...."

"మిమ్మల్నే! ఈ వర్షంలో తడుస్తూ ఏం చేస్తున్నారు?"

ఉలిక్కిపడి తలతిప్పి చూశాడు. తన భార్య... పరిమళ. మరి వర్షసుందరి ఏది? ఎదురుగా పచ్చిక బయళ్లు ఎక్కడ? కొలనేది? కుటీరం ఏది?

"మాట్లాడరేమిటి?" భర్త దగ్గరకి వచ్చి అతన్ని తన వైపు తిప్పుకుని అడిగింది పరిమళ.

ఒక్క క్షణం తడబడ్డాడు. మరోక్షణం సిగ్గు పడ్డాడు. భర్త తలను తన గుండెల మధ్యకు తెచ్చుకుంటూ, "మళ్లా వర్షసుందరి కలలోకి వచ్చిందా? మిమ్మల్ని హత్తుకుందా?" అని అడిగింది.

"నీకెలా తెలుసు?"

"నా పెళ్లయిన మొదటి రాత్రి మిమ్మల్ని వెంటాడుతున్న కల గురించి చెప్పారు కదా!"

"చెప్పాను."

"అప్పట్నుంచీ ఎప్పుడు వర్షం వచ్చినా, మీకు ఆ కలే గుర్తొస్తుంది కదూ?"

"అవును. నేను... నేను తప్పు చేస్తున్నానా?

మానసికంగా మరో అమ్మాయిని వూహించుకొని..."

"ఊహలూ, ఫాంటసీలు తప్పు కాదు."

"నాకేం కలొచ్చిందో చెప్పనా?"

"చెప్పండి."

"నవ్వొద్దు."

"నవ్వను."

"సీరియస్ అవ్వొద్దు."

"అవ్వను."

ఒకసారి చుట్టూ చూశాడు. అది తన అత్తగారి ఇల్లు. ఇంకా కాంక్రీట్ జనారణ్యంగా మారలేదు. విసిరేసినట్టు వుండే ఇళ్లు. చుట్టూ పచ్చని ప్రకృతి. ఇంట్లో అత్తమామలు లేరు. తోటల మధ్య వున్న ఇల్లు అది.

***

తన కల మొత్తం చెప్పాడు, తన ఫాంటసీతో సహా.

అది విని ఒక్క క్షణం మౌనంగా వుండిపోయింది పరిమళ.

"కోపం వచ్చిందా?" ఆమె నడుం ఒంపు మీద పెదవులు పెట్టి అన్నాడు.

పెళ్లయి ఆరేళ్లయినా ఆమెలో శోభనం రోజు నాటి అందమే. ఇంకా చెక్కు చెదరలేదు. నవ్వితే ఆ పెదవుల్లో కొత్తందం. ఆమె ఊపిరి పీల్చి వదిలితే, ఆ గుండెలు లయబద్ధంగా కదులుతూ తనని మోహావేశానికి గురిచేస్తాయి.

ఆమె లేచింది.

"ఏయ్... పరిమళా ఎక్కడికి?" అడిగాడు కంగారుగానే.

వర్షం ఎక్కువవుతోంది.

పల్లెటూరు కావడం... అదీ దూరంగా వున్న తోట కావడం వల్ల జనసంచారం లేదు.

లోపలికి వెళ్లిన పరిమళ, పది నిమిషాల్లో బయటకు వచ్చింది.

ఒక్క క్షణం విభ్రాంతికి గురయ్యాడు. మరోక్షణం సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాడు. ఇంకో క్షణం శృంగారోద్వేగానికి బలయ్యాడు. ఆ మరుక్షణమే శృంగారయుద్ధానికి సిద్ధ మయ్యాడు.

తెల్లని చీర, తెల్లని జాకెట్-బ్రా లేకుండా. మల్లెపూలు. అబ్బ శోభనం పెళ్లికూతురిలా... కాదు... కాదు. తన వర్షసుందరిలా! ఎక్కడో పిడుగు పడింది. ఇక్కడే ఓ మెరుపు మెరిసింది. ఆ మెరుపులో తన భార్య, అచ్చు వర్షసుందరిలా కనిపించింది. ఒక్క వర్షపు చినుకు ఆమెను ముద్దాడుతోంది.

పరిమళకు వర్షం అంటే పడదని తెలుసు. అసలు వర్షం అంటే భయమని కూడా తెలుసు.

"పరిమళా! వర్షంలో తడుస్తున్నావు"



### ఐబాబోయ్,అంత చిన్న బట్టలా?

అని తెల్లబోయిందట ఆ సుందరాంగి. సంగతేమిటంటే, మునుపు చిత్రాల్లో బౌద్ధమతావలంబినిగా, జర్నలిస్ట్‌గా చేసిన హృషితాభట్, ఇప్పుడు వాశుభగ్నానీ చిత్రం 'అవుట్ ఆఫ్ కంట్రోల్'లో పల్లెటూరి పిల్ల పాత్ర చేస్తున్నది. హీరో రీతేశ్ దేశ్‌ముఖ్. పాటియాలా నుంచి ఒక్కసారిగా న్యూయార్క్ వెళ్లిన ఆ హీరోయిన్, అక్కడి వారి సంస్కృతి చూసి షాక్ తినేస్తుందట! "నా పాత్రను ఎంత స్నిగ్ధంగానూ, అమాయకంగానూ మలచారో దర్శకుడు. ముద్దరాల్నయిన నేను, అక్కడి జనం ఒంటి మీద అంత తక్కువ వస్త్రాలు చూసి పిచ్చెక్కినట్లయిపోతాను" అంటున్నది హృషిత.

కంగారుగా అన్నాడు శ్రీహర్ష.

"ఈ వర్షం చూడండి, ఎంత ముద్దొస్తుందో!" అంటూ అతని చేయి పట్టుకొని తిప్పింది.

అతనికి వర్షం అంటే యిష్టం. ముఖ్యంగా వర్షానికి ముందు వచ్చే మట్టివాసన. అదీ పల్లెటూళ్లలో ఆఘ్రాణించింది.

ఇద్దరూ చిన్నపిల్లల్లా అయిపోయేరు. చిన్నప్పుడు వానావానా వల్లప్పాఅంటూ వర్షంలో గంతులేసిన రోజులు గుర్తొచ్చాయి. వర్షంలో, ఆ తోటలో వాళ్లదే ఇష్టారాజ్యం. అలా... అలా... నిమిషాలు గడుస్తున్నాయి.

ఇద్దరూ ఆయాసపడిపోతున్నారు. తోట మధ్యలోకి వచ్చారు.

వర్షం ఆమె తల మీదుగా జారిపడిపోతోంది. అతనిలో తమకం మొదలైంది. శృంగార గమకం మొదలైంది. ఆమె ఆ తోట మధ్యలో పవళించింది. అతను తన పెదవులతో పాదాల నుంచి ఆరోహణ మొదలెట్టాడు.

ఆమె తన చీరాంచంగును తొలగించింది. ఆచ్ఛాదనలను తన శరీరం నుంచి బహిష్కరించింది. ఒక్కో ఆచ్ఛాదన ఆమె శరీరం నుండి విడిపోతూ, ఓ దీర్ఘనిశ్వాసం వదులుతోంది.

ఇంతటి సౌందర్యాన్ని స్పృశించే అవకాశం కోల్పోతున్నామన్న బాధ ఆ వలువల్లో కనిపించింది.

ఇప్పుడామె ప్రకృతి. సృష్టి సమస్తం ఆమె శరీరంలో నిక్షిప్తమైనట్టుంది.

అతను ఆరోహణా, అవరోహణా అవలీలగా చేస్తున్నాడు.

ఆమె కాళ్లకున్న పట్టీల చిరుశబ్దం వింతగా వుంది. ఆమె తన తలను వెనక్కి వంచింది.

ఆమె లయబద్ధంగా అతనికి సహకరిస్తోంది. అతను శ్రుతిబద్ధంగా కదులుతున్నాడు. రెండు శరీరాల పెనవేత. రెండు మనసుల కలబోత.

క్షణాల కెంత ఆత్రమో, వెంట వెంటనే కదిలిపోతున్నాయి.

కాలానికెంత ఈర్ష్యో, వెంటనే వర్తమానాన్ని గతంగా మార్చి, భవిష్యత్తు వైపు వెళ్తోంది.

ఆమె చేతులు అతడ్ని చుట్టేశాయి.

"అబ్బ.. నఖక్షతం...!" అన్నాడు ఆమె చెవి కొసను పంటి మధ్య బిగిస్తూ.

"అమ్మో... దంతక్షతం...!" అందామె నిటార్చిస్తూ.

"మరి చుంబనక్షణం..." అంటూ అతను ఆమె గుండెలపై పెదవులాన్చాడు.

"ఇలాంటి వాతావరణాన్ని మనలాంటి దంపతుల కోసమే సృష్టించినట్టు వుంది కదూ?" ఆమె గొణిగింది.

అతడవునన్నట్టు తలూపాడు.

ఇప్పుడతనికి వర్షసుందరి గుర్తుకు రావడం లేదు. ఎందుకంటే వర్షసుందరినే మరిపించే తన బెటరాఫ్ తన పక్కనే వుంది కాబట్టి.

భర్త మనసెరిగి, కోరిక నెరిగి, నడుచుకునే భార్య దొరకడం, అతగాడికి లభించిన అద్భుత వరం.

***

"మీ వర్షసుందరి ఎలా వుంది?" అడిగింది తెల్లవారు జామున మళ్లీ అతను తన మేనిపై వాలినప్పుడు...

"ఇదుగో.. ఇలా... అచ్చంగా నీలా. ఇక నాకే వర్షసుందరీ అక్కర్లేదు" ఆమె అణువణువూ మరోసారి శోధించే ప్రయత్నంలో నిమగ్న మవుతూ అన్నాడు.

■